# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్, జూన్ 13 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్నిరకాల మౌలిక సదుపాయాలు అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో రాములు, మున్సిపల్ వైస్‌చైర్మన్ తోట సుజలారాణి, నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మొరిశెట్టి సాంబ, సామేలు, కమాల్‌పాషా, గాదె చెన్నారావు, మందపాటి పద్మజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఏకరూప దుస్తులు పంపిణీ

వైరారూరల్, జూన్ 13 : మండలంలోని రెబ్బవరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను జడ్పీటీసీ నంబూరి కనకదుర్గ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో, పాఠశాల హెచ్ఎం కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

పెనుబల్లి, జూన్ 13 : విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే మట్టా రాగమయిద

విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్యే

యానంద్ అన్నారు. గురువారం మండలంలోని లంకపల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల విదాయర్థులకు స్వాగతం పలుకుతూ పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ గంటా ప్రతాప్, నాయకులు మట్టా దయానంద్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ

కూసుమంచి, జూన్ 13: కూసుమంచిలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం, హైస్కూల్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్ పుస్తకాలను ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

కూసుమంచి కేజీబీవీలో విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో మంచి విద్యను అందిస్తున్నారు. దానిని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అజితకుమారి, ఉపాధ్యాయులు, హెచ్ఎం రాయల వీరస్వామి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# బాధిత కుటుంబాలకు సంద్ర పరామర్శ

సత్తుపల్లి, జూన్ 13 : కల్లూరు మండలం వెన్నవల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వద్దపోయిన తిరుపతిరావు తండ్రి గోపులు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య గురువారం వారి ఇంటికి వెళ్లి గోపులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బాజిన్ని నాగులు ఇటీవల మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, ఎంపీటీసీ సుబ్బారావు ఉన్నారు.

## రామిరెడ్డి సుబ్బారావుకు...

సత్తుపల్లిటౌన్, జూన్ 13 : ఆర్‌అండ్‌బీ శాఖలో వర్క్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి పదవీవిరమణ పొందిన రామిశెట్టి సుబ్బారావు సతీమణి లక్ష్మీసరోజిని ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య వారి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, వార్డుకౌన్సిలర్

ఏసు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సంద్ర, జడ్పీచైర్మన్ కమల్‌రాజు

అద్దంకి అనిల్, మల్లూరి అంకమరాజు ఉన్నారు.

## వేంసూరులో...

వేంసూరు, జూన్ 13 : మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన కంటే లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, దొడ్డా వెంకటకృష్ణారెడ్డి, మారోజు సురేశ్, కంటే వెంకటేశ్వరరావు, కాటే జమలారావు, మిద్దె శ్రీను, నూనె హరిబాబు, రావూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో...

పెనుబల్లి, జూన్ 13 : మండలంలోని వీఎం బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బుక్క కృష్ణవేణి కుమార్తె ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య గురువారం పరామర్శించారు. వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఆయనతోపాటూ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, భుక్యా ప్రసాద్, కొత్త గుండ్ల అప్పారావు, తావునాయక్, గోదా శ్రీనివాసరావు, వంగా గిరిజాపతి, గౌస్, బాబురావు పాల్గొన్నారు.

## తాళ్ల పెంటలో...

పెనుబల్లి, జూన్ 13 : మండలంలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సోంబత్తిన ఏసు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని సంద్ర వెంకటవీరయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు పరామర్శించారు. ఏసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితోపాటు జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, పెద్దఅంజయ్య, సత్యం పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫాం సాగులో జిల్లాకే ఆదర్శం

కొణిజర్ల, జూన్ 13 : మండలంలో ఆయిల్‌ఫాం సాగులో రైతులు జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని ఏవో బాలాజీ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుబ్బగుర్తిలో రైతులు సాగు చేసిన ఆయిల్‌ఫాం తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొణిజర్లలో బోర్‌బావులు, ఎన్ఎస్పీ కాలువలు ఉండటం వల్ల ఆయిల్‌పాం వేసుకొనేందుకు చాలా అనుకూలంగా ఉండటం వల్ల గోద్రేజ్ కంపెనీ వారు కూడా కొణిజర్లలోనే కంపెనీ పెట్టటానికి ముందుకు వచ్చి ఫ్యాక్టరీ నిర్మించడం జరుగుతుందన్నారు. రైతులకు కొణిజర్ల మండలంలోనే కొండవనమాలలోనే నర్సరీలో మొక్కలు పెంచి 12 నుంచి 14 నెలల మొక్కలను వేసుకునేందుకు ఇస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో అఫ్రిన్, ఆయిల్‌ఫాం గోద్రేజ్ కంపెనీ ఫీల్డ్‌ఆఫీసర్, రైతు మోతుకూరి శివరామయ్య, మోతుకూరి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో సాధారణ సమావేశం

సత్తుపల్లిటౌన్, జూన్ 13 : సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూసంపూడి మహేశ్ అధ్యక్షతన గురువారం 41వ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశుధ్య, నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విభాగాల సమస్యలపై, పట్టణంలోని కుక్కల బెడదపై చర్చించి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన అంశాలపై సలహాలు, సూచనలు తెలిపారు. సమావేశంలో వైస్‌చైర్‌పర్సన్ తోట సుజలారాణి, వార్డుకౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ ర్యాంకర్ భగత్‌ను అభినందించిన నున్నా

వైరాటౌన్, జూన్ 13 : జాతీయ మెడికల్ ప్రవేశ పరీక్ష(నీట్)లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 720 మార్కులకు 595 మార్కులు సాధించి వైద్య విద్యను అభ్యసించబోతున్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాజీ ఎంపీపీ బొంతు సమత దంపతుల కుమారుడు భగత్‌ను గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో వీరభద్రం, కృష్ణ, సుధాకర్, నాగేశ్వరరావు, కుటుంబరావు, చలపతిరావు, రవీందర్, రామారావు, హరి వెంకటేశ్వరరావు, కె.సుధాకర్, రజిత, ఎ.రామారావు, బత్తిరన్న, మోహన్‌రావు, గుమ్మా నర్సింహారావు, సంక్రాంతి నరసయ్య, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం పాల్గొన్నారు.

## పాలేరుకే మొదటి ప్రాధాన్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం రూరల్, జూన్ 13: ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలకు సంబంధించి ప్రథమ ప్రాధాన్యత పాలేరు నియోజకవర్గానికే ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండలంలోని చిన్నతండా, వరంగల్ క్రాస్‌రోడ్, పెద్దతండా, జలగంనగర్, నాయుడుపేట కాలనీల్లో ఏర్పాటు చేసిన ప్రజలతో మంత్రి కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ప్రజల నుంచి స్వయంగా విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలోపు పాలేరు నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. విలీన పంచాయతీలను విడదీసి నూతన పంచాయతీలు చేసే సమయం ప్రస్తుతం లేదన్నారు. యథావిధిగానే

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. వర్షాకాలం వచ్చినందున అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మద్ది శ్రీనివాసరెడ్డి, స్వర్ణకుమారి, కళ్లెం వెంకటరెడ్డి, మద్ది మల్లారెడ్డి, భాస్కర్‌నాయక్, రంజిత్ నాయక్, వెంపటి రవి, కిశోర్, హరి, దండి సురేష్, రంగారావుతో పాటు ఆర్డీవో గణేష్, ఎంపీడీవో ఎస్ కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీతారామ పనులను పరిశీలించిన మంత్రులు

వైరాటౌన్, జూన్ 13 : ఏన్కూరు మండల కేంద్రంలో సీతారామసాగర్ కాలువ పనులను తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ క్రమంలో సీతారామ ప్రాజెక్టు కాలువ పనులలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వకుండానే పనులు చేపడుతున్నారంటూ రైతులు వారిని అడ్డుకున్నారు. ఎకరాకు రూ.40 లక్షలు స్పష్టం చేసేంత వరకు పనులు చేపట్టవద్దని రైతులు డిమాండ్ చేశారు. రెండు, మూడు రోజుల్లో మీ సమస్యకు పరిష్కారం చూపుతానని మంత్రి హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, అధికారులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పనులను అడ్డుకొని ఆందోళన చేస్తున్న రైతులు

# ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

బోనకల్లు, జూన్ 13: గిరిజనుల అభివృద్ధి కోసం ఖమ్మంలోనే ఐటీడీఏ ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. గురువారం మండలంలోని రావినూతల గ్రామంలో జరిగిన సంఘం మండల మహాసభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 20న వైరాలో జరిగే గిరిజన రాష్ట్రస్థాయి రాజకీయ సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. గుగులోతు పంతునాయక్, బాణోతు నాగేశ్వరరావు, రావూరి వెంకటేశ్వర్లు, అజ్మీరా గోపినాయక్, గుగులోతు నరేష్, మోతీలాల్‌నాయక్, ధరావత్ కృష్ణ, గుగులోతు సైదులునాయక్, ధరావత్ నరేష్ పాల్గొన్నారు.

## పాఠశాలలో సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఈవో

కారేపల్లి, జూన్ 13 : మండలంలోని గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఈవో జయరాజు సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు శారద-వెంకటేశ్వర్లు దంపతుల కుమార్తె సుశ్మ విగ్రహాన్ని వితరణగా అందజేశారు. అనంతరం పది పరీక్షల్లో 9.8మార్కులు సాధించిన జి.వినయ్‌కుమార్‌ను ఎంఈవో సన్మానించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు బి.నామా, కిషన్, వేణు, మాధవరావు, ఉపాధ్యాయులు పద్మ, జ్యోతి, ప్రేమ్‌సాగర్, రమేశ్, వీరభద్రం, విజయ, శ్రీవాణి, జయసుద పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు

వైరాటౌన్, జూన్ 13 : మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ పెట్రోల్ బంకు సమీపంలో అనారోగ్యంతో మరణించిన కొదుమూరి అప్పారావు నేత్రాలను వారి కుటుంబ సభ్యులు ఐ బ్యాంకుకు దానం చేశారు.

## పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

తిరుమలాయపాలెం, జూన్ 13: పంచాయతీ కార్మికులకు కలెక్టర్ ప్రత్యేక నిదుల నుంచి వెంటనే వేతనాలు చెల్లించాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగడికత్తుల రామమదాస్ డిమాండ్ చేశారు. పంచాయతీ వర్కర్లు గురువారం పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో రాజేశ్వరీకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పుల్లయ్య, మీగడ సైదులు, కత్తుల బిక్షం, ఎల్లయ్య, రవి తదితరులు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు నా క్లయింట్ అయిన పయ్యావుల సబిత చౌదరి, తండ్రి: శంకరరావు, R/o. H.No. 1-15, గోకినపల్లి గ్రామం, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా గారి తరుపున తెలియజేయునది ఏమనగా !

నా క్లయింట్ పయ్యావుల సబిత చౌదరి తండ్రి గారైన పయ్యావుల శంకరరావు గారు ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ స్థిరాస్తి పట్టాదారులై ఉన్నారు. Patta No.292, అట్టి స్థిరాస్తిని నా క్లయింట్ తండ్రి గారు అమాయకత్వాన్ని, మంచి తనాన్ని ఆసరాగా చేసుకొని వారి బంధు వర్గము వారుగాని, మరి ఎవరైనా గాని దాన దస్తావేజు ద్వారా గాని విక్రయ దస్తావేజు ద్వారా గాని మరి ఏ ఇతరముల ద్వారా గాని పొందుటకు ప్రయత్నించిన యెడల అట్టి లావాదేవీలు ఈ ప్రకటన ద్వారా చెల్లనేరవు. ఈ క్రింద తెలిపిన స్థిరాస్తికి నా క్లయింట్ మాత్రమే పూర్తి హక్కుదారుడు, అనుభవదారుడు కాగలడు. మరి ఏ ఇతరులకు అట్టి ఆస్తిపై హక్కులు ఉండనేరవు. అట్టి స్థిరాస్తి పొందుటకు ఎవరైనా ప్రయత్నించిన యెడల నా క్లయింట్ తీసుకొను న్యాయపరమైన చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయుచున్నాము.

స్థిరాస్తి వివరములు :
వ్యయసాయ మెట్ట భూమి విస్తీర్ణము AC 1-20 Cents in Sy.No. 202/3, గోకినపల్లి గ్రామము, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా భూమి హద్దులు : **తూర్పు** : పయ్యావుల లక్ష్మీగారి వ్యవసాయ భూమి, **పడమర** : పయ్యావుల సబిత చౌదరి వ్యవసాయ భూమి, **ఉత్తరం** : మన్నేపల్లి వీరభద్రరావు గారి వ్యవసాయ భూమి, **దక్షిణము** : కోటి వెంకటేశ్వర్లు గారి వ్యవసాయ భూమి.

ఎ.వి.రామానుజా చార్యులు
అడ్వకేట్, ఇ.నెం.11-10-779/1, రమణగుట్ట దగ్గర రాపర్తినగర్, ఖమ్మం, సెల్ : 98494 00413

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, POORNACHANDRA RAO KATTA, R/o. H.No. 10-117/1, Aazad Road, Madhira Mandalam, Khammam-507 203. Changed My Name as PURNACHANDRA RAO KATTA, S/o. Gandhi Katta.
NT-333712

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన

మధిర, జూన్ 13: మధిర వ్యాప్తంగా గురువారం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. పట్టణంలోని సీపీఎస్ రోడ్డులో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి ట్రాన్స్‌ఫార్మర్లపై పడడంతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయ్యాయి. ద్విచక్ర వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

విద్యుత్‌స్తంభం విరిగి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడిన దృశ్యం

### చింతకానిలో...

చింతకాని, జూన్ 13 మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. రైతన్నలు పచ్చిరోట్ట విత్తనాలను చల్లుతున్నారు. ప్రస్తుతం వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కురిసిన వర్షానికి రైతన్నలు పూర్తిస్థాయి వ్యవసాయ పనుల్లో నిమగ్నయ్యారు.

## లింక్ కెనాల్ పనులు పూర్తి చేయాలి

### ఏన్కూరు కాలువ పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఖమ్మం, జూన్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఏన్కూరు లింక్ కెనాల్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. ఏన్కూరులోని లింక్ కెనాల్ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ వీపీ గౌతమ్‌తో కలిసి గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కెనాల్ వెంట వెళ్లి పనుల పురోగతిని తనిఖీ చేశారు. పనులు ఎంతమేరకు పూర్తయ్యాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్రిమెంట్‌లోగా పనుల పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఆయకట్టు స్థిరీకరణకు, కొత్త ఆయకట్టుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రూ.77.05 కోట్ల అంచనాలతో ఏన్కూరు లింక్ కెనాల్‌ను

ఏన్కూరు లింక్ కెనాల్ పనులను పరిశీలిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

చేపట్టామన్నారు. ఈ లింక్ కెనాల్ పూర్తయితే 1,18,933 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, 7,115 ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుందని వివరించారు. కెనాల్‌తో భూమి కోల్పోతున్న రైతులకు పరిహారం అందేలా చర్యలు చేపడుతామన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, అధికారులు విద్యాసాగర్, శ్రీనివాస రెడ్డి, రాజేశ్వరి, రాజేందర్, శ్రీనివాస్‌రెడ్డి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## 'బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలలకు పంపాలి'

ఖమ్మం, జూన్ 13: బడి ఈడు పిల్లలందరూ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ఖమ్మం 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లోని జూబ్లీపుర సారథినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు మెరుగైన విద్యాబోధన అందిస్తారని అన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు నీరజకుమారి, శ్రీరంగం సౌజన్య, ఝాన్సీలక్ష్మి, నాగలక్ష్మి, రమ, శ్రీలత, రేణుక, శోభ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రాచీన మర్రి బావిని శుభ్రం చేయాలి'

ఖమ్మం, జూన్ 13: ఖమ్మం 25వ డివిజన్ కుమ్మరిబజార్ మర్రిచెట్టు సెంటర్‌లో ఉన్న అతి ప్రాచీనమైన మర్రి బావిని శుభ్రపర్చాలంటూ స్థానికులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భావి వద్ద ఫ్లెక్సీను ప్రదర్శిస్తూ తమ డిమాండ్లను వివరించారు. బావిలో చెత్తాచెదారం పేరుకపోయి మురుగు ఏర్పడిందని, తద్వారా దుర్గంధం వెదజల్లుతోందని, దీంతో సమీపాన ఉండే తామంతా అనారోగ్యం పాలవుతున్నామని, దీని ద్వారా దోమల బెడద కూడా ఎక్కువవుతోందని అన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఇప్పటివరకు శుభ్రం చేయలేదని, అసలు ఈ సమస్యను పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ బావిని శుభ్రం చేయాలని కోరారు.

## 'నీట్ లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలి'

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 13: నీట్ పరీక్ష లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని నీట్ పరీక్ష రాసిన ఖమ్మం విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థినులు నగరంలోని తెలంగాణతల్లి సర్కిల్ వద్ద గురువారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్ర కోటా 15 శాతం రద్దు చేసి లోకల్ ఏరియా షరతుల్లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నీట్‌లో 1,563 మంది గ్రేస్ మార్కుల విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించేందుకు నిర్ణయించడాన్ని స్వాగతిస్తూ బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. అకాడమీ డైరెక్టర్ రాయల సతీశ్‌బాబు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో ఆటోడ్రైవర్‌కు 20 ఏళ్ల జైలు

రఘునాథపాలెం, జూన్ 13: ఆరేళ్ల బాలికను ఎత్తుకెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడిన ఓ ఆటో డ్రైవర్‌కి ఖమ్మం జిల్లా 1వ అదనపు సెషన్స్ కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి ఎస్సీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ కాంపాటి కార్తీక్ (20) గత ఏడాది మార్చి 5న అదే గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలికను ఇంటి నుంచి ఎత్తుకెళ్లాడు. అనంతరం ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రఘునాథపాలెం పోలీసులు విచారణ చేపట్టి కార్తీక్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి కే.ఉమాదేవి.. కార్తీక్‌ను దోషిగా నిర్ధారించి 20 ఏళ్ల జైలు, రూ.55 వేల జరిమానా విధించించారు. కేసు విచారణలో కీలకపాత్ర పోషించి నిందితుడికి శిక్ష పడేందుకు కృషిచేసిన ఏసీపీ బస్వారెడ్డి, భరోసా లీగల్ అధికారి ఎం.ఉమారాణి, పీపీ ఎం.శంకర్, కోర్టు కానిస్టేబుల్ జీ.రవి, కోర్టు లైజనింగ్ అధికారులు, కే.శ్రీనివాసరావు, మోహన్‌రావు, హోంగార్డు అయూబ్‌లను సీపీ సునీల్‌దత్ అభినందించారు.

## అనుమానంతో భార్య గొంతుకోసిన భర్త

సత్తుపల్లిటౌన్, జూన్ 13 : అనుమానంతో ఓ భర్త తన భార్య గొంతుకోసిన ఘటన పట్టణంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని వెంకటేశ్వరరావు థియేటర్ రోడ్డులో నివాసం ఉంటున్న సురేశ్ తన భార్య ప్రమీలపై కొంతకాలం నుంచి అనుమానంతో ఉన్నాడు. గురువారం రాత్రి ఇంటికి వెళ్లగా భార్య, భర్తకు మధ్య స్వల్ప వాగ్వాదం జరగడంతో ఇంటిలో ఉన్న కత్తితో భార్య గొంతు కోసి అక్